క్లుప్తంగా

సేంద్రియ సాగుతో అధిక ప్రయోజనాలు

రాజాపేట : పంటల సాగులో సేంద్రియ విధానాలు అవలంభించడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయని జిల్లా వ్యవసాయ అధికారి(డీఏఓ) గోపాల్ తెలిపారు. రాజాపేట మండలం చల్లూరులో పంట పొలాలను బుధవారం ఆయన పరిశీలించారు. రైతులు సేంద్రియ పద్ధతులు పాటించడం వల్ల ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులు తీయవచ్చన్నారు. రసాయన ఎరువుల వల్ల భూసారం క్షీణిస్తుందని, ఆహార ధాన్యాలు కలుషితం అవుతాయని, అందుకే సేంద్రియ విధానాలు అవలంభించాలని రైతులకు సూచించారు. అనతరం పంట వివరాల నమోదు, రుణమాఫీ కాని రైతుల వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఆయన వెంట ఏఓ అన్నపూర్ణ, ఏఈఓలు అంజయ్య, ప్రణీత, కవిత, వినిత ఉన్నారు.

ఆత్మహత్యల నివారణపై అవగాహన

అడ్డగూడూరు : ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని సాంఘిక గురుకుల బాలిక పాఠశాల, కస్తూరిబా పాఠశాలలో బుధవారం మండల వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపల్స్ రమా,సరిత పీహెచ్ ఎన్ శారద, సరోజన తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ మొక్కల పంపిణీ

మోత్కూరు: మున్సిపాలిటీ పరిధిలోని 5, 7, 10, 12 వార్డుల్లో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కౌన్సిలర్లు ర జిత, కళ్యాణ్‌చక్రవర్తి, కుమారస్వామి పాల్గొన్నారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

యాదగిరిగుట్ట: ఈ నెల 15, 16, 17 తేదీల్లో మున్సిపాలిటీలోని చాకలిగిద్దె చెరువు లో నిర్వహించనున్న గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, పట్టణ సీఐ రమేష్, కమిషనర్ అజయ్‌కుమార్ రెడ్డిలు పరిశీలించారు. నిమజ్జనం జరిగే మూడు రోజులు చాకలి గిద్దె వద్ద క్రేన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చెరువుకు వెళ్లే దారిని చదును చేసి, రాత్రి సమయంలో చీకట్లు ఉండకుండా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరి ఇన్‌స్పెక్టర్ కిరణ్‌బాబు, నాయకులు బిట్టు హరీష్, ఎస్సైలు, ఏఎస్సైలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జిట్టా బాలకృష్ణా రెడ్డికి నివాళి



నివాళులర్పిస్తున్న భువనగిరి క్లబ్ సభ్యులు

భువనగిరి : పట్టణంలోని భువనగిరి క్లబ్‌లో తెలంగాణ మలి దశ ఉద్యమ నేత జిట్టా బాలకృష్ణారెడ్డి సంతాప సభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు గద్దె నరసింహ, శివశంకర్, కాలేరు వినోద్, శెట్టి బాలయ్య యాదవ్, ఎడ్ల సత్తిరెడ్డి, కొలుపుల అమరేందర్, నోముల పరమేశ్వర్‌రెడ్డి, పెంట నర్సింహ, నీలం రమేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఈటల రాజేందర్‌కు సన్మానం



ఎంపీని సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : నల్లగొండ జిల్లాకు వచ్చి హైదరాబాద్‌కు వెళ్తున్న మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామం వద్ద కాసేపు ఆగారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొల్పిన గణనాథుడి వద్ద పూజలు నిర్వహించారు. స్థానిక బీజేపీ నాయకులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మాజీ సర్పంచ్ రమనగోని దీపిక, నాయకులు దాసోజు భిక్షమాచారి, కడారి అయిలయ్య, రంగయ్య, పర్నె శ్రీనురెడ్డి, బాతరాజు లింగస్వామి, పర్నె శేఖర్‌రెడ్డి ఉన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని పంతంగి గ్రామంలో శివాజీ యూత్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుడి వద్ద బుధవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, దూడల భిక్షం, చినుకని మల్లేశం, మాజీ సర్పంచ్ బాతరాజు సత్యం, వేణు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్

‘కోనోకార్పస్’ తొలగింపు

- చౌటుప్పల్‌లో మూడేళ్ల క్రితం నాటిన మున్సిపల్ యంత్రాంగం
- ఇరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు
- అండర్‌పాస్ బ్రిడ్జి పనుల్లో భాగంగా నరికివేత

చౌటుప్పల్ : ప్రజారోగ్యానికి హానికరంగా పరిణమించిన కోనోకార్పస్ చెట్లను అధికారులు ఎట్టకేలకు తొలగించారు. హరితహారంలో భాగంగా మూడేళ్ల క్రితం చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారికి ఇరువైపులా, డివైడర్ మధ్య మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కోనోకార్పస్ మొక్కలు నాటారు. స్వల్పకాలంలోనే ఏపుగా, దట్టంగా పెరిగిన ఈ మొక్కలు.. ప్రయాణికులకు, రోడ్డు వెంట చిరువ్యాపారులకు నీడనిచ్చాయి. పర్యావరణ పరిరక్షణ, సుందరీకరణ కోసం నాటిన కోనోకార్పస్ మొక్కలు చెట్లుగా ఎదిగి తమకు తెలియకుండానే ప్రజారోగ్యానికి హానితలపెడుతున్నాయని శాస్త్రవేత్తల పరిశోధనల్లో తేలింది. ఈ చెట్ల పుష్పాలనుంచి వెలువడే పుప్పడి కారణంగా అస్తమా, శ్వాసకోస సంబంధిత వ్యాధులు సోకుతున్నట్లు గుర్తించారు. పక్షులకు సైతం ఉపయోగం లేదని తేల్చారు. జీవకోటికి హాని తలపెట్టే ఈ చెట్లను తొలగించాలని ప్రభుత్వం గతంలోనే ఉత్తర్వులు జారీ చేసింది.



వ్యవసాయ మార్కెట్ ముందు కొట్టేసిన కోనోకార్పస్ చెట్లు

అండర్‌పాస్‌తో చెట్ల తొలగింపునకు మోక్షం

చౌటుప్పల్ పట్టణంలో జాతీయ రహదారిపై అండర్‌పాస్ బ్రిడ్జి మంజూరైంది. అందుకు సంబంధించిన పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. దాంట్లో భాగంగా హైవేకు ఇరువైపులా, డివైడర్ మధ్య ఉన్న కోనోరార్పస్ చెట్లను తొలగిస్తున్నారు. ఈ చెట్లను తొలగించాలని ప్రభుత్వం గతంలోనే ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. అండర్‌పాస్ బ్రిడ్జి పుణ్యమా అని ప్రమాదకరమైన కోనోకార్పస్ చెట్లను తొలగిస్తుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



ఆలేరురూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి

ఆలేరురూరల్ : పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరో గ్యం కలుగుతుందని జిల్లా సంక్షేమ అధికారిణి కృష్ణవేణి అన్నారు. బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే సరుకుల నాణ్యతను పరిశీలించుకుని తీసుకోవాలని సూచించారు. పా టలు, కథల ద్వారా ప్రీ స్కూల్ కార్యక్రమాలను ని ర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ స్వరాజ్యం, సూపర్‌వైజర్ ఉమారాణి, లక్ష్మి, విజయ, బాలమణి, పద్మ, సరిత, భారతి పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

గుండాల : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి జ్యోత్స్న అన్నారు. పోషణ మాసోత్సవంలో భాగంగా బుధవారం మండలంలోని బూర్జుబావి అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలు పండ్లు, కూరగాయలు, ఆకు కూరలు తీసుకుని ఆరోగ్యవంతులుగా ఉన్నప్పుడే బిడ్డల ఎదుగుదల సంపూర్ణంగా ఉంటుందన్నారు. పిల్లల ఎదుగుదలకు తల్లులు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం తల్లులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ యాకుపాషాభేగం, అంగన్‌వాడీ టీచర్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బునాదిగాని కాల్వకు నిధులు కేటాయించాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

భువనగిరిరూరల్/వలిగొండ/బీబీనగర్: బునాదిగాని కాల్వకు నిధులు కేటాయించి కాల్వ పనులు పూర్తి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ డిమాండ్ చేశా రు. మూసీ ప్రక్షాళన, బునాదిగాని, భీమలింగం కాల్వల అభివృద్ధి కోసం చేపట్టిన బైక్ ర్యాలీ బుధవారం వలిగొండ, బీబీనగర్, భువనగిరి, మండలాల్లోని పలు గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బునాదిగాని కాల్వను నేటికీ పూర్తి చేయకపోవడం పాలకుల నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమన్నారు. వలిగొండ మండలంలోని పహిల్వాన్ పురం గ్రామంలో గల బునాదిగాని చెరువును మినీ రి జర్వాయర్‌గా మార్చి గోదావరి జలాలతో నింపాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మా టూరి బాల్ రాజ్, మల్లేశం, దాసరి పాండు, రైతు సంఘం కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నర్సింహ, ఏదునూరి మల్లేశం, పల్లెర్ల అంజయ్య, గునుగుంట్ల శ్రీనివాస్, లక్ష్మి, వెంకటేష్, జిట్టా అంజిరెడ్డి, యాదగిరి, వెంకటేశం, సుర్వంగ ప్రకాష్, వడ్డెబోయిన వెంకటేష్, సిర్పంగి స్వామి, బొల్లు యాదగిరి, గడ్డం వెంకటేష్, ఈర్లపెల్లి ముత్యాలు, చేరిక శ్రీశైలం రెడ్డి, తుర్కపెల్లి సురేందర్, బుర్రు అనిల్, సురేష్, గాడి శ్రీనివాస్, భిక్షపతి, జంగయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్ : మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

బునాదిగాని కాల్వపై నిర్లక్ష్యం వీడాలి

భువనగిరిటౌన్ : బునాదిగాని కాలువను పూర్తి చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు విమర్శించారు. బునాదిగాని కాలువను పూర్తి చేసి, కాలువ ద్వారా గోదావరి జలాలు అందించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బైక్‌ర్యాలీ బుధవారం ముగిసింది. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. బునాదిగాని కాలువ పనులు 2006లో ప్రారంభం అయ్యాయని, ప్రభుత్వాలు మారాయి తప్పా.. కాలువను పూర్తి చేయలేదన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ గంగాధర్ కు వినతిపత్రం అందజేశారు. ధర్నాలో సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, బొల్లు యాదగిరి, మాయ కృష్ణ, గడ్డం వెంకటేష్, రాచకొండ రాములమ్మ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల యాదిరెడ్డి పాల్గొన్నారు.

అమరుల పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

ఆలేరురూరల్ : అమరుల పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద గల ఆరుట్ల రామచంద్రారెడ్డి, సుశీల దేవి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయుధ పోరాటంలో అమరులైన వారి త్యాగాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి పాఠ్య పుస్తకాలలో పొందపర్చాలన్నారు. సాయుధ పోరాట వారోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, కళ్యాణి, కృష్ణ, జంగమ్మ, పరుశరాములు, ప్రవీణ్, రవి, జానమ్మ, సత్తయ్య, బాగ్యమ్మ, హేమలత, సరళ, మహేందర్, రేణుక, ఆంజనేయులు, స్వామి పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు



భువనగిరి టౌన్ : సీపీఐ కార్యాలయంలో..

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

యాదగిరిగుట్ట: రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరుల స్ఫూర్తితో ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నేటి యువత పోరాడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా బుధవారం యాదగిరిగుట్ట పట్టణంలోని గోదా యాదగిరి, మండలంలోని సైదాపురంలో రాపోలు కొండల్‌రెడ్డి, కాసారం ముత్యంరెడ్డి, దుంబాల రాంరెడ్డి, నంద నర్సయ్య, ధర్మారెడ్డిగూడెంలో పరెడ్డి చెన్నారెడ్డి, భద్రారెడ్డి, దుంపల మల్లారెడ్డిల స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి రాజయ్య, బండి జంగమ్మ, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, పేరబోయిన మహేందర్, బబ్బూరి శ్రీధర్, గోరేటి రాములు, పేరబోయిన పెంటయ్య, బండపల్లి నర్సయ్య, ఆరె పుష్ప, లింగారెడ్డి, దుంబాల వెంకట్‌రెడ్డి, వెంకటేష్, జిల్లా జానకి రాములు, సిద్దులు, ఉప్పలయ్య పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళి

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో బుధవారం తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలను నిర్వహించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధులు జైని మల్లయ్య గుప్తా, ముత్యం ప్రకాష్, నాయిని యాదగిరి, ప్రేమ్ రాజయ్య, కోల కిషన్, మేడబోయిన ఎట్టయ్యలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, బద్దం వెంకటరెడ్డి, కూరాకుల అబ్బయ్య, చిక్క నరసయ్య, ఎండీ బాబా, నాగపురి యాదగిరి, కోళ్ల మంజుల, నరసింహ, రాంబాబు, సామేలు పాల్గొన్నారు.

రాజాపేట : పాశం రాంరెడ్డి పోరాటం స్ఫూర్తిదాయకమని సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం అన్నారు. బుధవారం మండలంలోని కుర్రారం లో పాశం రాంరెడ్డి స్మారక స్థూపానికి సీపీఐ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరి మల్లేశం, గ్రామశాఖ కార్యదర్శి నంద మల్లేశం, నాయకులు భిక్షపతి, చెడిదీపు రామస్వామి, మూల పోచయ్య, కత్తు నర్సిరెడ్డి, గొడుగు నర్సింహులు పాల్గొన్నారు.

వారోత్సవాలను జయప్రదం చేయాలి

మోత్కూరు : ఈ నెల 17 వరకు నిర్వహించనున్న తెలంగాణ సాయుధ పోరాల వారోత్సవాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మోత్కూరులోని కేఆర్ భవన్‌లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలను సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, పట్టణ కార్యదర్శి పుల్కరం మల్లేష్, చాపల అంజయ్య, శేఖర్‌రెడ్డి, కన్నయ్య, పెండెం వెంకటేశ్వర్లు, గొలుసుల యాదగిరి, తిరుపతిరెడ్డి, చేతరాశి సత్తయ్య, తాడూరి లక్ష్మీనర్సయ్య, మల్లెబోయిన అంజయ్య, మొదెళ్ల కృష్ణ, అన్నెపు కృష్ణయ్య, లింగాల శ్రీను, బోయిని వెంకన్న పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల్లో నీటి సమస్య లేకుండా చూడాలి

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్ : నియోజకవర్గంలోని మున్సిపాలిటీల్లో నీ టి సమస్య లేకుండా చూడాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నియోజకవర్గంలో మిషన్ భగీరథ నీటి సరఫరాపై బుధవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో పలువురు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో మిషన్ భగీరథ నీటి సరఫరాకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. చౌటుప్పల్‌కు సరఫరా అవుతున్న నీరు అక్కడ ఉన్న జనాభాకు ఎంతమాత్రం సరిపోకపోవడానికి కారణాలను తెలుసుకున్నారు. అదనపు నీటి సరఫరాకు కావాల్సిన విధంగా మోటార్ల కెపాసిటీని పెంచుకోవాలని అధికారులు సూచించారు. పట్టణంలోని జనాభాకు అనుగుణంగా మిషన్ భగీరథ నీటి కేటాయింపులు ఉండాలన్నారు. భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని నీటి కరువు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించాలి

మోత్కూరు : సామాజిక బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బుధవారం మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కూల్ గేమ్స్ మండల స్థాయి క్రీడోత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులతో పాటు నాయకులు కృషి చేయాలన్నారు. తాత్కాలిక పాఠశాల మరమ్మతులకు రూ.10 వేల నగదును ప్రధానోపాధ్యాయుడు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, రెడ్‌క్రాస్ జిల్లా సొసైటీ చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు, గడ్డం నర్సింహ, రాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తీన్మార్ మల్లన్న

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని సుతారాపు రంగయ్య తండ్రి సుతారపు సాలయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బుధవారం సాలయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

రైతుల సంక్షేమమే ధ్యేయం

చౌటుప్పల్ : రైతుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నామని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం సింగిల్‌విండో కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎరువుల గోదాంపై అంతస్తులో రైతు శిక్షణ కేంద్రాన్ని నిర్మిస్తామని తెలిపారు. ఈ నెల 28న సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం పలు తీర్మాణాలు చేసి ఏకగ్రీవంగా ఆమోదించారు. పదవీ విరమణ పొందిన కార్యాలయ ఉద్యోగి వై.చంద్రయ్యను సన్మానించారు. అతనికి రావాల్సిన రూ. 7.66లక్షల బెనిఫిట్ చెక్కును అందజేశారు. సమావేశంలో ఉపాధ్యక్షుడు అంజయ్యగౌడ్, సీఈఓ ఎరుకల రమేష్, డైరెక్టర్లు కృష్ణ, వెంకట య్య, శశిధర్‌రెడ్డి, సూర, బాలరాజు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

రామన్నపేట : విధుల నిర్వహణలో విద్యుత్ ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని చౌటుప్పల్ డీఈ పి.విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం బోగారం గ్రామంలో జరిగిన లక్ష్మాపురం లైన్‌మెన్ డి.మల్లయ్య ఉద్యోగ విరమణ సన్మానసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసం విద్యుత్ ఉద్యోగులు అహర్నిశలు కృషి చేయాలన్నారు. అనంతరం మల్లయ్యను సన్మానించారు. 1104 యూనియన్ డివిజన్ అధ్యక్షుడు అల్లె రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 1104 యూనియన్ జిల్లా అధ్యక్షుడు పడిగం యాదగిరి, అమర్నాథ్, గంగుల సోమేశ్వర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, తిరుమలయ్య, శ్రీనివాస్‌రెడ్డి, విజయ్, వెంకటేశం, శ్రీధర్, నర్సింహ, షకీల్‌బేగ్, రమేష్, రాములు పాల్గొన్నారు.

స్వర్ణగిరిని దర్శించుకున్న పీఠాధిపతులు



స్వర్ణగిరి ఆలయంలో పీఠాధిపతులు

భువనగిరి: పట్టణంలోని స్వర్ణగిరి ఆలయాన్ని పలువురు పీఠాధిపతులు బుధవారం దర్శించుకున్నారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇంటార్సీకి చెందిన శ్రీజగద్గురు భగవత్ రామానుజాచార్య, స్వామి సీతారామచార్య, రామకృష్ణమాచార్య, స్వామి మహరాజ్‌లు స్వర్ణగిరి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, తోమాల సేవ, సహస్రనామార్చన, నిత్యకల్యాణం వైభవంగా నిర్వహించారు.

పలువురికి ఆర్థికసాయం

భువనగిరి రూరల్ : మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రేషన్ డీలర్ కూకుంట్ల పద్మ ఇటీవల మృతి చెందింది. మృతురాలి కుటుంబ సభ్యులను బుధవారం పలువురు రేషన్ డీలర్లు పరామర్శించారు. రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు ఎలుగల రాజయ్య ఆధ్వర్యంలో రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల ప్రధాన కార్యదర్శి కందుల శంకర్, మన్నె యాదగిరి, ఎర్ర ఉమాదర్శన్ రెడ్డి, గంగదేవి మహేష్, శ్రీనివాస్, మల్లేశ్ పాల్గొన్నారు. మండలంలోని చందుపట్ల పీఏసీఎస్ పరిధిలోని బండసోమారం గ్రామానికి చెందిన కొల్తూరి ప్రభాకర్ అనారోగ్యంతో మృతి చెందింది. పీఏసీఎస్ డివిడెండ్ ఫండ్ నుంచి రూ.30 వేల ఆర్థికసాయాన్ని బుధవారం చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహరెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బూర్గు సౌజన్య లక్ష్మారెడ్డి, నల్ల లక్ష్మి, పెద్దింటి మల్లారెడ్డి, సీఈఓ దంతూరి నర్సింహ, నవీన్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని బోగారం గ్రామానికి చెందిన గుర్రం పారిజాత భర్త నరేందర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పారిజాతకు ఆమె చిన్ననాటి స్నేహితులు బుధవారం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గాదె శోభారాణి, ఝాన్సీరాణి, హేమలత, నవనీత పాల్గొన్నారు.

వాత్సల్యలో ఓరియంటేషన్ డే

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతారం వాత్సల్య ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఓరియంటేషన్ డే వేడుకలను ఘనంగ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వాత్సల్య ఇనిస్టిట్యూట్ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్, కరస్పాంటెండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇన్‌చార్జ్ బొల్లెపల్లి సురేస్, కక్కెర్ల రామకృష్ణ, గోగురి వెంకటేశం, సరుగు కరుణాకర్, బేతాళ నర్మద, గోదుమల ప్రతిభ, మధిర పరమేశ్వరి, రామాంజనేయులు, రేఖ, నర్మద, శశి, శంకర్ పాల్గొన్నారు.

బీసీలకు అండగా ఉంటా

భువనగిరిటౌన్ : బీసీలకు అండగా ఉంటానని బీసీ కమిషన్ సభ్యుడు రాపోలు జయప్రకాష్ అన్నారు. బుధవారం యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి వెళ్తున్న ఆయనను పట్టణానికి చెందిన పలువురు నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పోత్నక్ ప్రమోద్ కుమార్, బర్రె జహంగీర్, బట్టు రామచంద్రయ్య, కృష్ణారెడ్డి, మచ్చా నరసింహ గౌడ్, పిట్టల బాలరాజ్, దర్గాయి హరి ప్రసాద్, వెంకటేష్, చిన్నం కృష్ణ, రఘుబాబు, శివకుమార్, లయిక్ అహ్మద్ పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని పద్మశాలీ చేనేత కార్మిక సంఘం ఎన్నికల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. బుధవారం అధ్యక్ష బరిలో ఉన్న అంకం పాండు తన ప్యానెల్ సభ్యులు బోగ నర్సింహ, కలకుంట్ల రమేష్, సూర్యప్రకాశ్, అమృతం బాలరాజు, ఏర్వ నీలమ్మ, గుర్రం హేమలతతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

కరపత్రం ఆవిష్కణ

చౌటుప్పల్ రూరల్: మూసీ జలాల ప్రక్షాళన, గోదావరి, కృష్ణజలాలను రైతాంగానికి అందించాలని కోరుతూ ఈ నెల 13న భూదాన్‌పోచంపల్లిలో రైతులతో నిర్వహించనున్న సదస్సుకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం మండలంలోని జైకేసారం గ్రామంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామశాఖ కార్యదర్శి బోదాసు వెంకటేష్, పల్లె మధుకృష్ణ, కొండె శ్రీశైలం, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఉచితంగా ఇళ్లు

బొమ్మలరామారం : మండలంలోని రామలింగంపల్లిలో ఎంపిక చేసిన నిరుపేద కుటుంబాలకు సెఖ్మట్ ఫార్మా వెంచర్స్(ఆప్టిమస్ డ్రగ్స్ గ్రూప్స్) అందజేసిన రూ.2.50 కోట్ల సీఎస్ఆర్ ఫండ్(కార్పొరేట్ సోషల్ రెస్పాన్సుబులిటీ) ద్వారా నిర్మించిన ఇళ్లను బుధవారం సంస్థ ప్రతినిధులు 26 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ ఆప్టిమస్ డ్రగ్స్ గ్రూప్స్ కంపెనీ ఆధ్వర్యంలో రామలింగంపల్లిలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, నిరుపేదలకు చేయూతనిస్తున్నామని, గ్రామ అభివృద్ధికి పాటుపడుతున్నట్లు తెలిపారు. మరికొందరిని ఎంపిక చేసి ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో సెఖ్మట్ ఫార్మా వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సీఓఓఎస్ ఎస్.భాస్కరన్, సీహెచ్ఆర్ఓఓ గందూరి ఉమారావ్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ హెచ్ఆర్ఓ మల్లికార్జున్, జోషుల ఏవీపీ ఆపరేషన్ సుబ్రహ్మణ్యం, అసోసియేట్ డైరెక్టర్ హెచ్ఆర్ఓ నాగుల దేవేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్, మాజీ ఎంపీపీ తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీటీసీలు ఏర్వ హేమంత్‌రెడ్డి, సత్యనారాయణ, మాజీ సర్పంచ్ యంజాళ కళ, తిరుపతిరెడ్డి, చిన్న రాంరెడ్డి, ప్రవీణ్, సుంచు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారులకు ఇళ్ల తాళంచేతులు అందజేస్తున్న కంపెనీ ప్రతినిధులు

ఓటరు సర్వేపై అవగాహన

భువనగిరిటౌన్ : ఓటరు జాబితా సవరణలో భాగంగా ఇంటింటి సర్వేపై బూత్ లెవల్ అధికారులకు భువనగిరి తహసీల్దార్ అంజిరెడ్డి స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అవగాహన కల్పించారు. ఈ నెల 19వరకు నూరు శాతం సర్వే పూర్తి చేయాలని సూచించారు. ఒకే డోర్ నంబర్‌లో ఎక్కువ మంది ఓటర్లు ఉంటే ఒకటికి రెండు సార్లు పరిశీలించాలని పేర్కొన్నారు.

నోట్ బుక్స్, బ్యాగులు అందజేత

చౌటుప్పల్ రూరల్: మండలంలోని దండుమల్కాపురం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, వెబర్ చైల్డ్ హోం విద్యార్థులకు బుధవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, వాటర్‌బాటిళ్లు, స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నర్సింహ, పాఠశాల విద్యా చైర్మన్ మహేశ్వరి, ప్రధానోపాధ్యాయులు భాషా, కోటేశ్వర్‌రావు,దివిస్ ప్రతినిధులు జి.వెంకటేశ్వర్లు, ఎస్.సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన గుర్రం కమలమ్మ-వెంకటయ్య జ్ఞాపకార్థం వారి మనుమడు గుర్రం సంపత్ బుధవారం 60 రకాల కథల పుస్తకాలను, పాఠశాలలో ఫర్నీచర్ ఏర్పాటుకు రూ. 5వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం పల్లె శంకర్, ఉపాధ్యాయులు విజయ్‌కుమార్‌రెడ్డి, త్యాగరాజు, చారి, శేఖర్, రవీందర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

భువనగిరి రూరల్ : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ బెజ్జం బాలకృష్ణ అన్నారు. పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం మండల స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం.భాస్కర్, సీహెచ్ సత్యనారాయణరెడ్డి, పీడీలు రఘువీర్ సింగ్, బాలాజీ, మంజుల, శోభ, ప్రతిభ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

చౌటుప్పల్ రూరల్: మండలంలోని గుండ్లబావి గ్రామపంచాయతీ పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గంగాపురం వెంకటేష్, శ్రీకాంత్‌రెడ్డి, నందగిరి శ్యాంప్రసాద్, పరమేష్, పల్లె వెంకటేష్, భీమిడి మల్లారెడ్డి, సురేష్, యాదయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

భువనగిరి రూరల్ : మండలంలోని వడపర్తి గ్రామ పంచాయతీ పరిధిలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి బుధవారం స్థల పరిశీలన చేశారు. సర్వే నం .129లో ఒక ఎకరం 17 గుంటల ప్రభుత్వ భూమిలో నూతన సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలం గుర్తించినట్లు సర్వేయర్ కనకారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, బొబ్బిలి జగన్, ఎర్ర మహేష్, ఇస్తారి, అడుగుల ఆనంద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలను తొలగించాలి

రాజాపేట : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించాలని భజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్ మార్క శ్రవణ్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. అక్రమ కట్టడాలపై రెవెన్యూ, మండల పరిషత్ అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందించడంలేదని ఆరోపించారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు

చౌటుప్పల్ రూరల్: అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు తప్పవని చౌటుప్పల్ సీఐ మన్మథకుమార్ అన్నారు. మండలంలోని ఎల్లగిరి గ్రామంలో గల పలు దుకాణాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు. గ్రామంలో బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న ఒకరిని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

అర్హులందరికీ రుణమాఫీ వర్తింపు

మోత్కూరు : అర్హులందరికీ రుణమాఫీ వర్తిస్తుందని మోత్కూరు సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మోత్కూరు మండలంలోని పనకబండ గ్రామంలో రుణమాఫీ కాని రైతుల కుటుంబ నిర్ధారణ సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. రుణాలు తీసుకుని రేషన్ కార్డు లేని రైతుల వివరాలను వ్యవసాయ శాఖ యాప్‌లో నమోదు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వడ్డేమాన్ కీర్తి, ఏఈవోలు తుంగ గోపీనాథ్, ముప్పిడి అశోక్‌కుమార్, అంబటి వేణు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.